## పేదల ముఖంలో చిరునవ్వే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



2



www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

బుధవారం 26, నవంబర్ 2025 పేజీలు:4


# గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

- రూ.1.30 కోట్ల వ్యయంతో 33/11 కేవీ నూతన సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన
- సబ్ స్టేషన్‌తో వోల్టేజ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి



పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-నవంబర్ 25:

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో విద్యుత్ కీలక భూమిక పోషిస్తుందని, ప్రతి గ్రామానికి నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్రంగా పని చేస్తోందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రూ.1.30కోట్ల వ్యయంతో నిర్మించబడనున్న 33/11 కేవీ నూతన సబ్ స్టేషన్ కు శంఖుస్థాపన భూమి పూజ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డితో కలిసి పూజ కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఇద్దరూ మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో గత కొంతకాలంగా ఎదురవుతున్న వోల్టేజ్ సమస్యలు, లోడ్ తగ్గు–పెరుగులు, తరచూ జరిగే విద్యుత్ అంతరాయాలు ఈ సబ్ స్టేషన్ పూర్తి కావడంతో పూర్తిగా తగ్గిపోతాయని తెలిపారు. రైతులు సాగునీటి మోటార్లు నడపడంలో ఇబ్బందులు ఎదుర్కోకుండా, చిన్న పరిశ్రమలు నిరాటంకంగా పని చేసేలా, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందేలా ఈ ప్రాజెక్ట్ దోహదపడనుందని చెప్పారు. మిగతా 2లో..

# గంగపుత్రుల ఆర్థికాభివృద్ధే ప్రజా ప్రభుత్వం

## తొర్రూరు మండలం అమ్మాపురం పెద్ద చెరువులో చేప పిల్లలు విడుదల చేసిన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి




## టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-నవంబర్ 25

గంగపుత్రుల ఆర్థిక అభివృద్ధి ప్రజా ప్రభుత్వ లక్ష్యం ముదిరాజులకు ఈ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. తొర్రూరు మండలంలోని అమ్మాపురం పెద్ద చెరువులో మత్స్యశాఖ 100 రాయితీతో ఉచిత చేప పిల్లలను మంగళవారం టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, మత్స్యశాఖ అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గంగపుత్రుల ఆర్థిక అభివృద్ధియే ధ్యేయంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేప పిల్లలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అన్ని కుల వృత్తుల అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలోని చెరువులలో చేప పిల్లలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని,చేపల ఉత్పత్తి గణనీయంగా పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ముదిరాజులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ముదిరాజుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ మాట్లాడుతూ జిల్లాలో 350 చెరువులు 72 సొసైటీలు, మిగతా 2లో..







# నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

"అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాలు నిర్మించడం మాత్రమే కాదు ప్రజలకు అవసరమైన ప్రాథమిక సదుపాయాలను సమగ్రంగా అందించడమే నిజమైన అభివృద్ధి. విద్యుత్ రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా ప్రభుత్వం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను శక్తివంతం చేయాలని సంకల్పించింది" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న విద్యుత్ సంస్కరణలు, ఆధునీకరణ కార్యక్రమాలు రాష్ట్ర ప్రగతికి భవిష్యత్‌లో మరింత బలాన్నిస్తాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేష్, ఇన్చార్జ్ విజయపాల్ రెడ్డి, నాయకులు నెహ్రూ నాయక్, ప్రవీణ్ రావు, మురళి, శ్యాం, సైదులు, రవీందర్ రెడ్డి, ఉప్పలయ్య, దేవేంద్ర, మంజుల, విద్యుత్ శాఖ అధికారులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





# గంగపుత్రుల ఆర్థిక అభివృద్ధియే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

4099 మంది సభ్యులు ఉన్నారని అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులు కుంటలు మత్తడిపడి, తెగిపోవడం వల్ల మత్స్య కార్మికులకు నష్టం జరిగిందని, ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలన్నారు. అమ్మాపురం చెరువు కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని నిధులు కేటాయించి కట్ట నిర్మించాలని కోరారు. నిరుపేద మత్స్యకారులకు 15 డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని, ముదిరాజుల గుడి నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి జనగాం శివప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి ముత్తినేని సోమేశ్వరరావు, ఎంపీడీవో కూస వెంకటేశ్వర్లు, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, కంచర్ల వెంకటాచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు మహబూబ్ రెడ్డి, ముద్దం విక్రం రెడ్డి, జూలూరు జగన్, అరవింద్, ముదిరాజ్ జిల్లా డైరెక్టర్లు ధనుంజయ్, నాగరాజు, నాయకులు ఉపేందర్, రమేష్, బ్రహ్మయ్య, బిక్షం, సాయిలు రాజు బాలయ్య, వీరేష్ నారాయణ, మత్స్యశాఖ అధికారులు శ్రీనివాస్, విష్ణు పాల్గొన్నారు.



# పేదల ముఖంలో చిరునవ్వే ప్రభుత్వ ధ్యేయం

- మాడుగులపల్లి, వేములపల్లి మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి
- పాల్గొన్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్, కలెక్టర్ ఇలా త్రిపాఠి, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

**వేములపల్లి/మాడుగులపల్లి, (నేటి ఫోకస్‌న్యూస్)- నవంబర్ 25:**



పేదల ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం మాడుగులపల్లి మండలం పోరెడ్డి గూడెం గ్రామం, వేములపల్లి మండలం అన్నపురెడ్డిగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులు నిర్మించుకున్న ఇండ్లలో గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో చాలామంది పేద ప్రజలు సొంత ఇల్లు లేక నానా ఇబ్బందులకు గురవుతున్న కానీ 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి వారు ఇస్తున్నటు వంటి డబల్ బెడ్ రూములలో ఏ ఒక్కరికి కట్టించి ఇవ్వలేదని అన్నారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చినంక పేద ప్రజల చిరునవ్వే లక్ష్యంగా పెట్టుకొని రాష్ట్రంలో ఏ ఒక్కరూ ఇల్లు స్వంత లేకుండా బాధపడవద్దు అని అర్హులైన ప్రతి ఒక్క పేదవాడికి ఇల్లు కట్టించి ఇస్తున్నారని దీనితో ప్రతి ఒక్క సామాజిక వర్గం సంతోషంగా ఉందని అన్నారు.ఇక ముందు కూడా పేదలైన ప్రతి ఒక్క అర్హుడికి సంక్షేమ పథకాలు అందించి వారి అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ తోడ్పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ప్రభుత్వ అధికారులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లా పౌరసరఫరాల అధికారిపై చర్యలు తీసుకోవాలి

- నచ్చిన వారికి ఒక రూల్.. నచ్చకపోతే మరో రూల్
- కోర్టు ఆదేశాలను సైతం లెక్కచేయని జిల్లా అధికారి
- అవినీతి అధికారులపై చర్యలు తీసుకోకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తాం
- బీసీ పొలిటికల్ ఎసి స్టేట్ చైర్మన్ యుగంధర్ గౌడ్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



జిల్లాలో సివిల్ సప్లయ్ అధికారి ఆగడాలు శృతిమించుతున్నాయని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జిల్లా సివిల్ సప్లయ్ అధికారి కాశీ విశ్వనాథ్‌పై గతంలో అనేక అవినీతి ఆరోపణలు వచ్చినప్పటికీ రకరకాల కారణాలతో డిఎస్ఓపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. జిల్లాలోని అనేకమంది అవినీతి అధికారులపై బీసీ పొలిటికల్ జెఎసి ఫిర్యాదులు చేస్తే చర్యలు తీసుకున్న కలెక్టర్ డీఎస్ఓపై మాత్రం ఎందుకు ప్రేమ చూపిస్తున్నారో తెలియడం లేదని విస్మయం వ్యక్తం చేశారు. వరి ధాన్యానికి సంబంధించి గతంలో కూడా అనేక నిజాలు వెలుగు చూశాయని, ధాన్యం అట్టడుగులో ఉండడం, బకాయిలు అధికంగా ఉండడం వంటి కారణాలతో సివిల్ సప్లయ్ శాఖ జిల్లాలో పూర్తిగా భ్రష్టుపట్టే పరిస్థితి నెలకొందన్నారు. 2022-23 రబీకి సంబంధించి రూ.436 కోట్ల విలువగల యాక్షన్ ప్యాడి జిల్లాలో ఉందని, అనేకమంది డిడిలు కట్టడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ కేబినెట్ సబ్ కమిటీ ధర నిర్ణయించకపోవడంతో డీడీలు కట్టడం లేదన్నారు. అదేవిధంగా పావని రైస్ మిల్ యజమానితో దాదాపు రూ.కోటి 24లక్షల విలువగల యాక్షన్ ప్యాడి ఉందనే నెపంతో అతనిపై కేసు పెట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే ఆ వ్యక్తి 62 లక్షల రూపాయలు బ్యాంకులో డిపాజిట్ చేసి చెక్కులు కూడా సివిల్ సప్లయ్ అధికారులకు ఇవ్వడం జరిగిందని, ధర నిర్ణయించిన తర్వాత మిగిలిన అమౌంట్ కూడా కట్టడానికి సిద్ధంగా ఉన్న వ్యక్తిపై కేసులు పెట్టడానికి కారణం ఏంటో చెప్పాలన్నారు. అధికారుల ఉద్దేశం రికవరీ చేయడమా? లేక రికవరీ చేయకుండా అక్రమ కేసులు పెట్టడమా? అని ప్రశ్నించారు. జిల్లాలో రూ.436 కోట్లు బకాయి ఉన్న వారిపై కేసులు ఎందుకు పెట్టడం లేదో డిఎస్ఓ సమాధానం చెప్పాలన్నారు. టెండర్ ప్యాడిపై ఎలాంటి యాక్షన్ తీసుకోవద్దని హైకోర్టు ఆర్డర్ ఉన్నప్పటికీ కోర్టు ఆదేశాలను సైతం డీఎస్ఓ తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. తనకు అనుకూలంగా ఉండే మిల్లర్లకు ధాన్యం కేటాయిస్తూ జిల్లాలో తన సొంత చట్టాన్ని డిఎస్ఓ కాశీ విశ్వనాథ్ అమలు చేస్తున్నాడని దుయ్యబట్టారు. నిజాయితీపరుడిగా పేరు తెచ్చుకున్న కలెక్టర్ తక్షణమే డీఎస్ఓ అవినీతిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని, లేదంటే డిఎస్ఓ అవినీతి మరకలు కలెక్టరుకు కూడా అంటుకునే ప్రమాదం ఉందన్నారు. ఈ సమావేశంలో బీసీ పొలిటికల్ జెఎసి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, కొత్తకోట మండల అద్యక్షులు అంజన్న యాదవ్, శ్రీరంగాపూర్ మండల అద్యక్షుడు ధర్మేంద్ర సాగర్, జిల్లా కార్యదర్శి జితేందర్, నాయకులు రమేష్, రామన్‌గౌడ్, రమేష్, వేణు గౌడ్ పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా కేంద్రం అభివృద్ధి కనుమరుగవుతుందని మండల బి ఆర్ ఎస్ నాయకులు తీవ్ర ఆవేదన





**నేటి ఫోకస్ న్యూస్: భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్ 25**

వికారాబాద్ జిల్లా కేంద్రానికి రావాల్సిన ముఖ్యమైన విద్యా సంస్థలు, అభివృద్ధి కార్యక్రమాలు వరుసగా కొడంగల్ వైపు మళ్లిపోవడం ప్రజల్లో తీవ్ర ఆవేదనతో పాటు ఆగ్రహాన్నీ రేకెత్తిస్తోంది అని మర్పల్లి మండల్ బీ ఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఉపాధ్యక్షులు డి అశోక్ ఆవేదన వ్యక్తపరిచారు.జిల్లా కేంద్రంలో ఏర్పాటు కావాల్సిన నవోదయ విద్యాలయం, సైనిక్ స్కూల్,వంటి ప్రతిష్టాత్మక సంస్థలను కొడంగల్‌కు తరలించడం వికారాబాద్ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.వెనుకబడ్డ జిల్లాగా గుర్తింపు పొందిన వికారాబాద్ కేంద్ర అభివృద్ధి మరింత దూరమవుతున్నట్లు కనిపిస్తోంది . నర్సింగ్ కాలేజీ, స్కిల్ డెవలప్మెంట్ కాలేజ్, జేఎన్టీయూ కాలేజీ పట్టణ రింగ్‌రోడ్ ఇతర కీలక అభివృద్ధి కేంద్రీయ విశ్వవిద్యాలయం నవోదయ విద్య సంస్థలు జిల్లా కేంద్రాన్ని వదిలి కొడంగల్‌లోనే ఏర్పాటు అవ్వడం ప్రజలలో తీవ్ర నిరాశను కలిగిస్తోంది.అలాగే చాలా ఏళ్లుగా ప్రజలు కోరుతున్న రోడ్డు రవాణా సదు-పాయాలు, కొత్త రహదారులు కూడా వికారాబాద్‌ను పక్కనబెట్టి కొడంగల్ వైపునకే మళ్లించబడుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా భవిష్యత్తు మరింత చీకటి దిశలోకి వెళ్తుందనే భయం ప్రజల్లో పెరుగుతోంది.వికారాబాద్ ప్రజలు ఎంతో కష్టపడి సాధించిన జిల్లా ఇప్పుడు అభివృద్ధి అవకాశాలను వరుసగా కోల్పోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.ఈ పరిస్థితుల్లో, వికారాబాద్ పట్టణ ప్రజలు జిల్లా అభివృద్ధి కోసం ఉద్యమ కార్యాచరణ చేపట్టాల్సిన అవసరం ఉందని భావిస్తున్నారు.త్వరలోనే ఒక అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసి, తెలంగాణ ఉద్యమ శైలిలో బందులు, ఆందోళనలు, ప్రతిఘటన కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.ఇది ఇలా ఉండగా, వికారాబాద్ నియోజకవర్గ ప్రజలు గౌరవనీయ తెలంగాణ శాసనసభా సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఇప్పుడైనా వికారాబాద్ జిల్లా గురించి ఆలోచించాలని జిల్లా కేంద్రంలో పైన తెలిపిన వన్నీ ఉంటే బాగుంటుందని తెలిపారు జిల్లా కేంద్ర అభివృద్ధి కోసం తక్షణ చర్యలు తీసుకుని, అభివృద్ధి సంస్థలను వికారాబాద్ కేంద్రానికి తీసుకురావడానికి ఆయన శాసనసభ్యులతో కలిసి ముందడుగు వేయాలని కోరుతున్నారు.జిల్లాలో జరగబోయే ఉద్యమాలను నివారించాలంటే, ప్రజల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాల్సిన ఆవశ్యకత ఉన్నదని వారు సూచిస్తున్నారు.చివరగా ప్రజలు వ్యంగ్యంగా ఇలా వ్యాఖ్యానిస్తున్నారు. ఇంకా ఏం మిగిలింది ఒక్క కలెక్టర్ కార్యాలయాన్ని కూడా కొడంగల్‌కు తరలిస్తే పూ-ర్తవుతుంది అని బి ఆర్ ఎస్ నాయకులు మండిపడ్డారు. ఇలా జిల్లా కేంద్రాన్ని చులకనగా చేస్తే ఊరుకునేది లేదని ప్రజా గర్జనతో ప్రభుత్వాన్ని నిలదీసే సమయం త్వరలో ఉందని టిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో జి అశోక్ ఎండి షఫీ శ్రీనివాస్ ఆ విధంగా వ్యక్తపరిచారు



## సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ చేతుల మీదగా సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

సదాశివపేట మండలంలోని గ్రామాల లబ్ధిదారులకు 26 (630500) చెక్కులు సదాశివపేట టౌన్ లోని 24 (559500) పట్టణ మండలంలోని మొత్తం 11 లక్షల 90 వేల సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎం సహాయనిధి ఉడుత సహాయంగా ఉంటుందని బిఆర్ఎస్ మండల కార్యకర్తలు వర్షం వ్యక్తం చేశారు, ఎమ్మెల్యే గారికి కార్యకర్తలు ధన్యవాదాలు తెలిపారు, ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు అంజన్న , ఆరిపోద్దిన్, మండల య-ువత అధ్యక్షులు నరేష్ గౌడ్, సత్యనారాయణ, లక్ష్మారెడ్డి, సుధీర్ రెడ్డి, సలావుద్దీన్, %వఇ%- సర్పంచులు, %వఇ%బి ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు నారికేళ పూజా కార్యక్రమానికి ఆహ్వాన పత్రిక

**నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్ 25**



సాహితీ రాము గురు స్వామి సంగారెడ్డి లోని ఓడిఎఫ్ కాలనీలో సాహితి రాము గురు స్వామి గృహం వద్ద 18వ మహా పడిపూజ, నారికేళ పూజా కార్యక్రమానికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సాహితీ రాము గురు స్వామి మాట్లాడుతూ ఆదివారం నాడు 18వ నారికేళ పూజా కార్యక్రమానికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరిగిందని, ఆదివారం నాడు అత్యంత భారీ ఎత్తుగా మహా పడి పూజ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు, శ్రీశైలం గౌడ్, పరమేశ్వర్ గౌడ్, విశ్వనాథ్ రావు, సత్యనారాయణ, శివరాజు పాటిల్, చింత గోపాల్, చింత సాయినాథ్, బరాడి శివ, జయరాములు గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి కోసం మోటార్ కొనిచ్చిన మాజీ సర్పంచ్... జాటోతు శారద-రమేష్,

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 25**

మండలంలోని పెద్ద మంగ్యా తండాలోని హాచ్య తండా ప్రజలు గత కొన్ని నెలలుగా తాగునీరు కోసం ఇబ్బందులు పడుతున్నారు వారికి సొంత డబ్బులతో తాగునీటి మోటార్ కొనిచ్చిన మాజీ సర్పంచ్ జాటోతు శారద-రమేష్, తమ త్రాగునీటి ఇబ్బందిని చూసి మోటార్ కొనిచ్చిన మాజీ సర్పంచ్ కి ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో జాటోతు నెహ్రూ, జాటోతు కేవుల, సంక్రియ, అంబలి, ప్రవీణ్, భద్రూ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## గ్యాస్ సిలిండర్ పేలి పూరిగుడిసె దగ్ధం

**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 25**

మండల పరిధిలో మంగళవారం చోటుచేసుకున్న ప్రమాద ఘటనలో అవుతాపురం గ్రామానికి చెందిన ఒక కుటుంబం ఆస్తి నష్టపోయింది. మధ్యాహ్నం సుమారు మూడు గంటల సమయంలో గద్దల కనకయ్య ఇంట్లో గ్యాస్ సిలిండర్ అకస్మాత్తుగా పేలడంతో అతని పూరిగుడిసె పూర్తిగా మంటలకు ఆహుతైంది.

సమయం తారసపడడంతో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న కనకయ్యకు ప్రాణపాయం తప్పింది. అయితే పేలుడు తీవ్రతకు గుడిసె పూర్తిగా కూలిపోగా, ఇంటిలో ఉన్న ధాన్యం, గృహోపకరణాలు, దుస్తులు, రోజువారీ వాడుక సామాన్లు అన్నీ బూడిదగా మారాయి.

ఈ ప్రమాదంలో కుటుంబానికి దాదాపు రూ.50 వేలు విలువైన ఆస్తినష్టం జరిగినట్లు బాధితుడు కనకయ్య తెలిపారు. గుడిసె కాలిపోయి నివాసం లేకుండా పోయిన కనకయ్య కుటుంబానికి ప్రభుత్వం తక్షణ సాయం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వందేమాతరం 150 జిల్లా కన్వీనర్ పవన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో





**నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్ 25**

వందేమాతరం గేయాన్ని రచించి 150 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా బైపాస్ లోని శివాజీ చౌక్ లో సామూహిక వందేమాతర గీతాలపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి గారు సంగారెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి గారు పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ శ్రీ బంకిం చంద్ర చటర్జీ గారు రచించి న ఈ గేయం మన దేశ స్వాతంత్ర పోరాటంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రణ నినాదం లో నిలిచిందని ఈ గేయం యావద్దేశాన్ని ఉద్యమ స్ఫూర్తితో నడిపించిందని ఈ గేయం బ్రిటిష్లను మన దేశం నుండి పారదోలేందుకు మన స్వాతంత్ర సమరయోధులకు ఎంతో ధైర్యాన్ని నింపిందని అందుకే ఈ 150 సంవత్సరాల సందర్భంగా ఈ గేయాన్ని ప్రతి పల్లె పల్లెకు ప్రతి పౌరునికి ప్రతి విద్యార్థి విద్యార్థులకు చేరే విధంగా ప్రతి ఒక్కరి మదిలో దేశభక్తి నింపె విధంగా కార్యక్రమాన్ని చేపట్టాలని మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు పిలుపునిచ్చారని అందుకే ప్రతి ఒక్కరు కూడా మన దేశం కొరకు ఎటువంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు దేశ్పాండే బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిలు మాణిక్ రావు, రాజశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, పోచారం రాములు జిల్లా సెక్రటరీలు నాగరాజు, రవిశంకర్. పట్టణ అధ్యక్షులు వాసు, విజయ్ సీనియర్ నాయకులు మురళీధర్ రెడ్డి గురునాథ్ బిజెపి నాయకులు అజయ్ బూత్ ప్రెసిడెంట్ మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు



## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యం

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 25

మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ నాయకుల సమావేశంలో మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కీలకంగా మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త కూడా శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఎర్రబెల్లి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం బోగస్ హామీలతో ప్రజలను తప్పుదారి పట్టించిందని, రైతులకు అవసరమైన యూరియా అందక తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని విమర్శించారు. గ్రామీణ ప్రజల్లో, రైతుల్లో, యువతలో బీఆర్ఎస్ పట్ల ఇప్పటికీ మంచి నమ్మకం ఉందని, తాజా సర్వేలన్నీ బీఆర్ఎస్ ఆధిక్యాన్నే స్పష్టంగా చూపిస్తున్నాయి అని పేర్కొన్నారు.

పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభించేలా చూసుకుంటామని హామీ ఇచ్చారు. పార్టీ శక్తిని మరింత బలోపేతం చేసి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అఖండ మెజారిటీ సాధించేందుకు అందరూ ఏకతాటిపై పనిచేయాలని సూచించారు.

సమావేశంలో మాజీ పాలకుర్తి దేవస్థాన చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మండల ఇన్చార్జ్ రంగు మురళి గౌడ్, నాయకులు సంజయ్, యాదగిరి రావు, సమ్మయ్య, సుధాకర్, విజయ, వెంకన్న, పటేల్ నాయక్, రాజేందర్, షర్ఫోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను సాధించాలి : ఎస్సై రవుఫ్

నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్నవంబర్ 25



వికారాబాద్ జిల్లా మర్పల్లి మర్పల్లి ప్రభుత్వ జూ నియర్ క ళాశాల విద్యా ర్థులతో మం గళవారం ఎస్సై రవుప్ మాట్లాడుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

అట్టి కార్యక్రమం లో ఈ క్రింద విషయాల మీద విద్యార్థులతో అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.

1:ు%జూశీఎంశీ% చట్టం మరియు చైల్డ్ మ్యారేజ్ నివారణ గురించి.

2:- సైబర్ నేరాల గురించి మరియు ఓటిపి ఫార్వర్డ్ యాప్ లింక్ ఫార్వర్డ్

3:-ఇవి టెస్టింగ్ చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటాము అని హెచ్చరించడం జరిగింది

4:- విద్యార్థులు జీవితం లో సమయ పాలన టీమ్ మేనేజ్మెంట్ చేయాలని చెప్పడం జరిగింది.

5:%-%విద్యార్థులు ఉనత్తమైన లక్ష్యాలను గోల్స్ ఎంచుకొని వాటిని డిస్నేన్ మానర్ సాధించడానికి కృషి చేయాలని తెలపడం జరిగింది.

6:%-%పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్100 మరియు సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి ఇట్టి విషయాల విద్యార్థులకుతెలిపారు.

# గ్రామ యువతకు పుస్తకాల బహుకరణ

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 25



పెద్దవంగర మండలం ఉప్పరగూడెం గ్రామంలో ఉన్న గ్రంథాలయానికి గ్రామ యువతకు పుస్తకాల బహుకరణ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి. మంగళవారం, ఉప్పరగూడెం గ్రామంలోని యువకులు గ్రంథాలయానికి అవసరమైన పుస్తకాలు అందించాలంటూ చేసిన అభ్యర్థనను వెంటనే పరిగణలోకి తీసుకొని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా పుస్తకాలను బహుకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో విద్యా వనరుల పెంపు అత్యంత అవసరమని, యువత చదువు మీద దృష్టి పెట్టి ఎదగడానికి గ్రంథాలయాలు ఉపయోగపడతాయని అన్నారు. ప్రాంతీయ యువత ప్రతిభను ప్రోత్సహించేందుకు ఇంకా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

జ్ఞాన వనరులు పెరుగుతున్నకొద్దీ గ్రామాల అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని, యువత పుస్తకాల పఠనాన్ని అలవాటు చేసుకుని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్, పెద్దవంగర మండల సీనియర్ నాయకులు దుంపల కుమారస్వామి,

పాలకుర్తి నియోజవర్గం యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ శ్రీరామ్ సాంబయ్య, ఉప్పరగూడెం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముసుకు శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# చెర్లపాలెంలో యాదవ కమిటీ హాల్ నిర్మాణం






### యాదవుల కల నెరవేరుస్తున్న అనుమాండ్ల మాధవరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ట్రస్ట్ అధినేత ఏఎంసి చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 25

తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామ యాదవ కులస్తుల అకాంక్షగా నిలిచిన యాదవ కమిటీ హాల్ నిర్మాణానికి మంగళవారం భూమిపూజ వేడుక ఘనంగా జరిగింది. గ్రామ యాదవ పెద్దలు, యు-ువకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ యాదవ నాయకుల పిలుపు మేరకు అనుమాండ్ల మాధవరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్ పర్సన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డికి ఘనస్వాగతం పలికి, పూలదండలతో సత్కరించారు. ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్న మా సమాజ అభివృద్ధి కల నేడు సాకారం అవుతుండటం తనందరికీ గర్వకారణమని నాయకులు పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన అనుమాండ్ల మాధవరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, తొర్రూరు ఏఎంసి చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ...మా తాతగారి పేరు మీద, నేను పుట్టి పెరిగిన గ్రామానికి సేవ చేసే అవకాశం రావటం నా అదృష్టం అని చెర్లపాలెం గ్రామ అభివృద్ధికి ఎప్పుడైనా అవసరమైతే ముందుండి పనిచేస్తాను అని తెలిపారు. యాదవ సమాజ స్థిరాభివృద్ధికి ఈ కమిటీ హాల్ ఎంతో దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాద్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, మండల నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అనుమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నాగిరెడ్డి, సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, మహేందర్, ఇండిరమ్మ కమిటీ అధ్యక్షులు బీరెల్లి మహేందర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, కొత్త శ్రీధర్ రెడ్డి, దేవరకొండ శ్రీనివాస్, చిట్టి మల్ల మహేష్, హనుమాన్ల ప్రవీణ్ రెడ్డి, ఎద్దు మహేష్ యాదవ్,మాజీ వార్డు సభ్యులు గజ్జి యాకయ్య, వెంకన్న, రామచంద్రు, సింగారపు యాకన్న, వీరస్వామి, కిరణ్ రెడ్డి, రూపురెడ్డి, బుచ్చిరెడ్డి పాటు శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు గజ్జి దర్గయ్య, మాజీ అధ్యక్షుడు గజ్జి మల్లయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.